గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.బి.విజయ్ సేన్ రెడ్డి

ఎం.ఎ.సి.ఎమ్.ఎ.నెం.758/2011

తీర్పు:

మోటార్ ఏక్సిడెంట్స్ క్లైమ్స్ ట్రిబ్యూనల్ –కమ్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, మెదక్ వద్ద, సంగారెడ్డి ఒ.పి.నెం.82/2009లో 14-12-2010 నాటి ఉత్తర్వును సవాలు చేస్తూ అప్పీలుదారుడు క్లెయిమెంటు, ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

2. మోటార్ ప్రమాదంలో తగిలిన గాయములపై రూ.1,50,000/-లు పరిహారం కోరుతూ, క్లెయిమెంటు, 1988, మోటారు వాహనముల చట్టం, సెక్షన్ 166 క్రింద క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసెను.

3. క్లెయిమ్ పిటిషన్ లోని అంశములు ఈ క్రింది విధంగా :

16-01-2009 న, సుమారు 10.00 గంటలకు ఉదయం, క్లెయిము దారుడు, తన, మోటారు సైకిలు నెం.ఎ.పి. 23 ఎమ్. 3203గల వాహనముపై ఇంద్ర కరణ్ గ్రామం నుండి వెళ్తుండగా, నెం.ఎపి.23.డబ్ల్యు.2808 గల బాజాజ్ ఆటో ట్రాలీ డ్రైవరు, దురుసు మరియు నిర్లక్ష్యంగా అతి తొందర పాటుగా నడిపి, మోటారు సైకిలు గుద్దెను. దాని వలన, గుండే క్రింద భుజము ఎముక, ఎడమ తల వెనుక ఎముక, తలకు గాయము మరియు శరీరము అంతటా ఇతర గాయములు ఏర్పడినవి. వెంటనే అతడు నాంపల్లి కేర్ హాస్పిటల్ కు తరలించబడినాడు, 16-01-2009 నుండి 27-01-2009 వరకు హాస్పిటల్ లో రోగిగా అతనికి వైద్యం అందించబడినది. వైద్య ఖర్చుల నిమిత్తం క్లెయిమెంటు రూ.30,000/-లు ఖర్చు చేసినాడు. గాయములు తగ్గలేదు, అతను తన సాధారణ విధులు

నిర్వర్తించలేక పోతున్నాడు. ఇంద్రకరణ్ పోలీసు సబ్ ఇన్స్ స్పెక్టర్ కు, గ్రామ సర్పంచి ఫిర్యాదు చేసెను, మరియు నేర వాహనం డ్రైవరు పై, ఐపిసి సెక్షన్ 337 క్రింద, సిఆర్. నెం3/2009 కేసు నమోదు కాబడింది, మరియు సంగారెడ్డి, అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ముందు అది పెండింగులో ఉన్నది. మొదటి ప్రతివాది యజమాని, మరియు నేర వాహన ఇన్సూరెన్స్ కంపెనీ రెండవ ప్రతివాది, వారు సంయుక్తంగా మరియు విడిగాను పరిహారం చెల్లించవల్సి యుండును.

4. క్లెయిమ్ పిటిషనులో వాదనలను తిరస్కరించుచూ మొదటి ప్రతివాది– వాహన యజమాని కౌంటర్ దాఖలు చేసెను. నేర వాహన డ్రైవరు యొక్క నిర్లక్ష్య మరియు దురుసును తిరస్కరించబడినది మరియు క్లెయిమెంటు నిర్లక్ష్యము ఆరోపించ బడినది. అంతే కాకుండా, క్లెయిమెంటు నడిపిన తప్పని సరియైన మోటారు సైకిల్ యజమాని మరియు ఇన్సూరెన్స్ కంపెనీలను పార్టీలుగా చేర్చని కారణంగా క్లెయిమ్ పిటిషన్ కొట్టివేయుటకు అర్హమైనదని మొదటి ప్రతివాది పేర్కొనెను. క్లెయిమెంటు యొక్క వయస్సు, వృత్తి, అతని సంపాదన, గాయముల స్వభావము మరియు క్లెయిమెంటు పొందిన వైద్యము, కూడా ప్రతివాది నెం.1 తిరస్కరించెను మరియు అతనిని క్లెయిమ్ పిటిషనులోని అంశములపై కఠినమైన రుజువులను చేర్చేను.

5. తన కౌంటరులో, రెండవ ప్రతివాది, నేర వాహన డ్రైవరు యొక్క దుడుకు మరియు నిర్లక్ష్యములను, త్రోసిపుచ్చెను మరియు మొత్తం నిర్లక్ష్యతను మోటారు సైకిల్ నడుపుతున్న వానిపై ఆరోపించెను. నేర వాహనం నడిపిన డ్రైవరుకు చెల్లదగు మరియు అమలులో ఉన్న లైసెన్సు ప్రమాద సమయంలో కల్గియుండలేదని మరియు 1989, కేంద్ర మోటారు వాహన నిబంధనలలోని, నిబంధన 3ని అతిక్రమించెనని పేర్కొనుచూ, రెండవ

ప్రతివాది అదనపు కౌంటర్ దాఖలు చేసెను. రిజిస్ట్రేషన్ ధృవ పత్రము, పర్మిట్, మరియు పాలసీల ప్రకారం, నేర వాహనం వ్యాపార సంబంధిత వాహనము మరియు ఎల్.ఎమ్.వి. ట్రాన్స్ పోర్టు డ్రైవింగ్ లైసెన్సును డ్రైవరు కల్గి

ఉండాలి, కానీ ఆర్.టి.ఏ. జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్సు ప్రకారం, డ్రైవర్ అటువంటి లైసెన్సు కల్గి యుండలేదు. అందువలన, ఇన్సూరెన్స్ పాలసీలోని షరతులు మరియు నిబంధనలను మొదటి ప్రతివాది ఉల్లంఘించెను, అందువలన, మొదటి ప్రతివాది ఒక్కడే పరిహారము చెల్లించవలెను మరియు రెండవ ప్రతివాది బద్ధుడు కాదు. కేర్ హాస్పటల్ జారీ చేసిన ఎం.ఎల్.సి. ప్రకారం 16-01-2009 క్లెయిమెంటు చేసినట్లు, కానీ ఎఫ్.ఐ.ఆర్. మరియు చార్జి షీట్ ప్రకారం ప్రమాదం 18-01-2009న జరిగినది, ఇది ప్రమాదానికి ముందు క్లెయిమెంటు వైద్యం పొందినట్లు తెలుస్తున్నట్లుగా కూడా చెప్పబడినది, అందువలన ఇన్సూరెన్స్ కంపెనీ ఎటువంటి పరిష్కారం చెల్లించ నక్కరలేదు. మోటారు సైకిల్ మరియు ఆటో ట్రాలీల మధ్య ఢీ కొట్టుకొనుట జరిగినది కాబట్టి యజమాని మరియు మోటారు ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా కక్షిదారులు.

6. క్లెయిమెంటు తనకు తాను, పి.డబ్ల్యు.1 గా పరీక్షించబడెను మరియు ఇఎక్స్.ఎస్.ఏ-1 ఏ-8లు గుర్తించబడినవి. రెండవ ప్రతివాది పక్షమున, ఇ.ఎక్స్.ఎస్.బి1 ఇన్సూరెన్స్ పాలసీ మాత్రమే గుర్తించబడినది మరియు ఎటువంటి మౌఖిక సాక్ష్యలు ప్రవేశ పెట్టబడలేదు.

7. ప్రమాదం సంభవించిన దాని గురించి, అంటే అది 16-01-2009న జరిగిందా లేక 18-01-2001, అనుటలో తీవ్ర అనుమానం ఉందని తీర్మానించుట ద్వారా,

క్రింది ట్రిబ్యునల్ క్లెయి పిటిషన్ను కొట్టివేసినది. ఇ.ఎక్స్.ఎస్. ఎ3, ఎ5 మరియు ఎ-6 ప్రకారం, కేర్ హాస్పిటల్ రికార్డు రోడ్డు ప్రమాదం జరిగిన మీదట 16-01-2009 న క్లెయిమెంటును చేర్చుకొ ట జరిగింది, కానీ ఎఫ్ఐఆర్ మరియు చార్జిషీట్లు ప్రమాదం జరిగిన తేదిని 18-01-2009గా చూపిస్తున్నదని క్రింది ట్రిబ్యునల్ తీర్మానించినది. 18-01-2009 న ప్రమాదం జరిగిందని, ఇంద్రకరణ్ గ్రామ సర్పంచి 22-01-2009 న ఫిర్యాదు చేసెను. ప్రమాదం జరిగిన తేది విషయంలో తీవ్రమైన వైరుధ్యం ఉన్న కారణంగా, క్లెయిమెంటు దాఖలు చేసిన మరియు ఆధారపడిన సాక్ష్యముల పరిశీలించిన మీదట, ప్రమాదానికి అసలు మూలమే నిరూపించబడలేదని, మరియు అందువలన క్లెయిమ్ పిటిషన్ను క్రింది ట్రిబ్యునల్ కొట్టివేసెను.

8. నేర వాహనము నడిపే వ్యక్తి నేరము చేసినట్లు ఒప్పుకున్నందువలన, క్రింది ట్రిబ్యునల్ క్లెయిమ్ పిటిషన్ను కొట్టివేసి యుండివల్సింది కాదని, అప్పీలుదారుని, విద్యావంతుడైన న్యాయవాది శ్రీ ప్రతాప్ నారాయణ్ సంఘి, నివేదించెను.ఇ.ఎక్స్.ఎ4, 04-03-2009 తేది సి.సి.నెం.190/2009లోని ఉత్తర్వు ప్రకారం సిఆర్పిసి సెక్షన్ 252 క్రింద నిందితుడు డ్రైవరు దోషిగా నిర్ధారించబడి, మరియు రూ.1000/- జరిమానా చెల్లించవలెనని, చెల్లించని ఎడల ఐపిసి సెక్షన్ 338 క్రింద నేరమునకు నాల్గు వారములు సాధారణ జైలు శిక్ష అనుభవించవలెనని ఐపిసి సెక్షన్ 337 క్రింద నేరమునకు రూ.500/- జరిమానా చెల్లించవలెననియు, చెల్లించనిచో రెండు వారములు సాధారణ జైలు శిక్ష అనుభవించవలెనని శిక్షవిధించబడెను. నేరము ఒప్పుకోనినందు వలన దోషిత్వము, దృష్ట్యా, నేర వాహనము యొక్క ప్రమేయము మరియు డ్రైవరు యొక్క నిర్లక్ష్యము నిరూపించబడుట వలన, ప్రమాద తేదిని మరియు ప్రమాదంలో నేర వాహనము యొక్క ప్రమేయమును అనుమానించుట క్రింది ట్రిబ్యునల్ పెద్ద తప్పు చేసింది. 16-01-2009 ప్రమాదం జరిగిన

దాని గురించి ప్రతివాది నెం.2 తన అదనపు కౌంటర్ లో ఒప్పుకోలు దృష్ట్యా ఏ సాక్ష్యము ద్వారా గాని ప్రమాద వాస్తవాన్ని మరియు ప్రమాద తేది వైవిధ్యము సంబందించినట్లు గాని నిరూపించవల్సిన అవసరం క్లెయిమెంటుకు లేదని కూడా, విద్యావంతుడైన న్యాయవాది నివేదించెను.

9. అప్పీలుదారుడు కేర్ హాస్పిటల్ లో చేరిన పేషంటుగా 16-01-2009 న చేరినట్లు, రెండవ ప్రతివాది విద్యావంతుడైన న్యాయవాది శ్రీమతి.ఎస్.ఎ.వి. రత్నం నివేదించెను. నేర వాహనము యొక్క డ్రైవరు మరియు క్లెయిమెంటుల మధ్య ఢీకో ట జరిగిందని తత్పలితంగా డ్రైవర్ నేరమును చేసినట్లు ఒప్పుకోనెను మరియు ఇ.ఎక్స్.ఎ-4 తీర్పు ప్రకారం జరిమానా విధించబడినది. క్రిమినల్ కోర్టు తీర్పు సివిల్ కోర్టు మరియు ఎం.ఎ.సి.టి.లను బద్దులు చేయదనునది స్థిరపడిన న్యాయసూత్రము ఇన్సూరెన్స్ చేయబడిన వాహనం క్లెయిమెంటుచే ఏర్పాటు చేయబడినది, అది మోసపూరితంగా పరిహారం పొందుట కొరకు. క్లెయిమెంటు గాని లేక అతని కుటుంబ సభ్యులు గాని ప్రమాదం జరిగిన తేది నాడు వెనువెంటనే ఫిర్యాదు చేయలేదు, అది చాలా అసంబద్ధమైనది. క్లెయిమెంటు చెప్పినట్లు అది మెడికో లీగల్ కేసు అయినట్లయితే పోలీసులు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పంపెడివారు. గ్రామ సర్పంచి కూడా క్లైమాంట్తో కుమ్మక్కై, 18-01-2009 ప్రమాదం జరిగిన తేదిగా చెప్తూ 22-01-2009 ఫిర్యాదు చేసెను. కానీ, క్లెయిమ్ పిటిషన్ లో ప్రమాదం జరిగిన తేది. 16-01-2009 గా చెప్పబడింది.

10. ఇరు పక్షాలు అలకించబడినారు.

11. క్లెయిమ్ పీటిషన్లోలోని విషయాలను, రెండవ ప్రతివాది యొక్క అదనపు

కౌంటర్లను కోర్టు పరిశీలించినది. క్లెయిమ్ పిటిషన్లలోనీ ఆరోపణలను రెండవ ప్రతివాది తిరస్కరించెను మరియు ప్రమాదమును మరియు, ఆరోపిత నేర వాహనం యొక్క ప్రమేయమును ఒప్పు కొనలేదు. అదనపు కౌంటర్ పేరా 3లో, రెండవ ప్రతివాది, కేర్ హాస్పిటల్ జారీ చేసిన ఎం.ఎల్.సి.ప్రకారం, క్లెయిమెంటు 16-01-2009 న చేరెనని ధృఢంగా పేర్కొనెను.కానీ, ఎఫ్ఐఆర్ మరియు చార్జిషీట్ ప్రకారం, 18-01-2009న ప్రమాదం జరిగినది, అనగా, 16-01-2009 క్లెయిమెంటు, ప్రమాదం జరిగిన తేదికి ముందు చికిత్స పొందేనని తెలియచేస్తున్నది, అందుచేత, ఇన్సూరెన్స్ కంపెనీ పరిహారం చెల్లించవల్సిన అవసరం లేదు. పేరా4లో, పోలీసు రికార్డు ప్రకారం ప్రమాదంలో రెండు వాహనముల ప్రమేయం ఉన్నదని మరియు పేర్కొన్నబడినది. అంతేకాకుండా పేరా 5లో రికార్డు ప్రకారం, మోటారు సైకిలు నడిపే వ్యక్తి దూకుడు మరియు నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదమునకు కారణమయ్యేనని, ప్రతివాది నెం.2 పేర్కొనెను, అందువలన, ఇన్సూరెన్స్ కంపెనీ క్లెయిమ్ మెంటుకు పరిహారం చెల్లించవల్సిన అవసరం లేదు.

12. అదనపు కౌంటర్ లోని పెరాలు 3, 4, మరియు 5లలో ప్రమాదం గురించి, మరియు రెండవ ప్రతివాది నేర వాహనం యొక్క ప్రమేయం గురించి ఒప్పుదల ఉన్నదనుటలో బలం లేదని, అప్పీలుదారుని తరపు విద్యావంతుడైన న్యాయవాది నివేదించెను. పైన గుర్తించినట్లుగా వాహనం యొక్క ప్రమేయం గురించి మరియు ప్రమాదం గురించి ఎఫ్ఐఆర్, పోలీసు రికార్డులు మరియు వైద్య రికార్డులు ప్రకారంగా ఉన్నాయని చెప్పుట ద్వారా, బలంగా పేర్కొనెను.రెండవ ప్రతివాది యొక్క అదనపు కౌంటర్ లో పేరాలు 3, 4 మరియు 5 ప్రతి వాక్యము ముందు 'ప్రకారంగా' అనుపద ప్రయోగము వలన, ప్రమాద ఘటన గురించి, రెండవ ప్రతివాది ద్వారా అర్హత లేనట్టి, లేక స్పష్టమైన ఒప్పుదల అని చెప్పలేము. ఎం/ఎస్/జీవన్ డిజిల్స్ మరియు ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మరియు ఎం/ఎస్. జస్బీర్

సింగ్ చద్దా (హెచ్ యు ఎఫ్) మరియు ఇతరులు (2010) 6 ఎస్.సి.సి.601 ఒప్పుదల గురించి, సిపిసి ఆర్డర్ XII, రూల్ 6 క్రింద నిబంధనలపై తీర్పు ఇచ్చుట గురిక్కి వ్యవహరించుచూ గౌరవనీయ సుప్రీం కోర్టు ఈ క్రింది విధంగా తీర్పు చెప్పినది:

> "16. ఈ సందర్భంలో, 1875-76 (2) చాన్సరీ డివిజన్ 686 లో ప్రచురితమైన గిల్బర్ట్ మరియు స్మిత్ల మధ్య కోర్టు ఆఫ్ అప్పిల్స్ యొక్క తీర్పును సంప్రదించ వచ్చును.ఆంగ్ల చట్టంతో సరియైన ఆర్డర్ XL రూల్11, తో వ్యవహరించుటలో, "ఏదైనా స్పష్టమైన ఒప్పుదలపై ఏదో ఒకటి తప్పని సరిగా చేయవల్సియున్నట్లయితే, అది చేయటానికి వెను వెంటనే వాది కోర్టుకు రావలెను, ఎటువంటి ఎక్కువ జాప్యము లేక వ్యయము లేకుండా " అని లార్డు జస్టిస్ జేమ్స్ తీర్పు చెప్పెను. (చూడు పేజీ 687). కోరిన ఉత్తర్వుకు వాది అర్హుడని స్పష్టంగా చూపగలవిగా అటువంటి వాస్తవముల ఒప్పుదల అనునది తప్పనిసరి" అని చెప్పుట ద్వారా, అదే అభిప్రాయాన్ని వ్యక్తము చేస్తూ లార్డ్ జస్టిస్ మెల్లిష్ దృక్పదాన్ని ఇంకా స్పష్టము చేసెను. ఏదేని గంభీరమైన చట్టానికి సంబంధించు ప్రశ్న వాదించబడియున్నప్పుడు ఈ సూత్రమును అన్వయించుటకు ఉద్దేశించబడలేదని, నిర్ణయిస్తూ ప్రాజ్ఞ న్యాయమూర్తి ఇంకా స్పష్టము చేసెను. ఒక ఉత్తర్వునకు వాది అర్హుడని స్పష్టము చేయు, వాదనపై ఒక ఒప్పుదల ఉన్నట్లయితే, అది వాది ఒక ఉత్తర్వునకు స్పష్టంగా అర్హుడు అప్పుడు లక్ష్యము ఏమై ఉండాలంటే, అతను వేచి ఉండక్కర లేదు కానీ వెంటనే ఏదేని ఉత్తర్వు పొందాలి." (చూడు పేజీ 689 )
>
> 17. అప్పీలు కోర్టు యొక్క, వేరొక పాత తీర్పు, బి టైమ్స్ లా రిపోర్టు 1891-92 వాల్యూం 8, 81 వ పేజీగా ప్రచురించబడిన, హ్యూజిస్ మరియు లండన్, ఎడింబర్గ్ మరియు గ్లాస్గో ఎస్యూరెన్స్ కంపెనీకి చెందిన కేసులో, లార్డ్

జస్టిస్ లోప్స్ అటువంటి సూత్రములనే విధించెను, అందులో గౌరవనీయ న్యాయమూర్తి తీర్పులో " ఒప్పుదలలు స్పష్టమైనవి మరియు నిశ్శంసయమైనవైతే తప్ప, వాద పత్రములో గాని లేక ప్రమాణ పత్రములో గాని ఒప్పుదలలపై, తీర్పులో సంతకము చేయరాదని" పేర్కొనెను. లార్డ్ జస్టిస్ లోప్స్ అభిప్రాయముతో లార్డ్ జస్టిస్ ఎషిర్ మరియు లార్డ్ జస్టిస్ ఫ్రేలు ఇద్దరూ ఏకీ భవించినారు.

18. ఇంకా, అప్పీలు కోర్టు యొక్క, లా టైమ్స్ రిపోర్ట్స్ 1886-87 వాల్యూమ్ 85, 42 పేజీలో ప్రచురించబడిన లాండర్ గాన్ మరియు ఫిస్ట్ అను ఒక బాన్సరీ డివిజన్ నుండి అప్పీలులో, లార్డ్ జస్టిస్ లిండే మరియు లార్డ్ జస్టిస్ లోప్స్ తీర్పు ఏమంటే సొమ్ము రావాల్సి యున్నదని మరియు చర్య సందర్భంలో పొందదగినదని, ఎందులో ఒప్పుదల జరిగిందో, అందులో స్పష్టమైన ఒప్పుదల ఉంటే తప్ప పైన పేర్కొన్న నిబంధన క్రింద దరఖాస్తు చేయుటకు కక్షిదారుడు అర్హుడు కాదు.

19. లెండర్ గాన్ (పైన చెప్పిన) తీర్పును కలకత్తా హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం, 23 కలకత్తా వీక్షి నోట్స్ (1918-19)1017లో ప్రచురించబడిన కోరమల్ రామ్ బల్లవ్ మరియు మొంగిలాల్ దలిమ్ చంద్ లో అనుసరించినది. ప్రధాన న్యాయమూర్తి సెండరోసిన్, ధర్మాసనం తరపున మాట్లాడుతూ, లార్డ్ జస్టిస్ లోప్స్ యొక్క నిర్దేశక సూత్రమును ఆమోదించెను మరియు ఆర్డర్ 12, రూల్ 6 క్రింద ఒప్పుదల "స్పష్టమైన ఒప్పుదం"గా ఉండవలెనని నిర్ణయించెను.

20.27, కలకత్తా వీక్లీ నోట్స్ (1922-23)783 నందు ప్రచురించబడిన, జె.సి.గేల్ స్టాన్ మరియు ఇ.డి. ససూన్స్ & కో లిమిటెడ్ అను కేసులో, గౌరవనీయ న్యాయమూర్తి అసుతోశ్ ముఖర్జీ న్యాయమూర్తి రెంకిన్ తో కలకత్తా హైకోర్టు ద్విసభ్య ధర్మాసనకు అధ్యక్ష్యత వహిస్తూ స్మృతి, ఆర్డర్ 12, రూల్6, లోని నిబంధనల అర్ధమును తెలియ చేస్తూ, హ్యూజిన్ (పైన చెప్పిన) తీర్పు మరియు లాంగ్ డన్ లో (పైన చెప్పిన) లార్డ్ జస్టిస్ లోప్స్ ను కూడా అనుసరిస్తూ " మొదటి దానిని, గెల్చుటకు అర్హుడుగా ఇతర కక్షిదారుడు ఎక్కడైతే స్పష్టమైన ఒప్పుదల చేయునో, అక్కడ ఈ నిబంధనలు ఆకర్షించబడునని, నిర్ణయించెను.ఈ నిబంధన వాస్తవముల స్పష్టమైన ఒప్పుదల ఉన్న చోట వర్తించును, విషయం తెలియకుండా, గెలుచునట్లు చేయుట కక్షిదారునికి అసాధ్యము" ఇట్లు చెప్పటం ద్వారా గౌరవ న్యాయమూర్తి, ఎల్లిస్ మరియు ఎల్లిన్ [1914) 1 సి.హెచ్.డి.904] (చూడు పేజీ 787 )లో న్యాయమూర్తి సార్జెంట్ యొక్క పరిశీలనను ఊదహరించెను.

21.అబ్దుల్ రెహమాన్ మరియు సోదరులు మరియు పర్బతి దేవి ఎ.ఐ.ఆర్. 1933 లోహర్ 403 లో ప్రచురితమైన తీర్పులో అటువంటి అభిప్రాయం ప్రధాన న్యాయమూర్తి 9బ్రాడ్ వే వ్యక్తపర్చెను. ఆర్డర్ 12, రూల్ 6 క్రింద చర్య తీసుకొనగలినప్పుడు, ఒప్పుదల స్పష్టం గాను మరి అసంధిగ్ధాము గాను ఉండి తిరవలెనని ప్రాజ్ఞ ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయ పడెను

(ధృడంగా చెప్పబడింది)

13. వెస్టర్న్ కోల్ ఫోల్డ్స్ లిమిటెడ్ మరియు స్వాతి ఇండస్ట్రీస్ ఎ.ఐ.ఆర్. 2003 బొంబే 369 లో సిపిసి ఆర్డర్ XII, రూల్ 6 క్రింద వెలువడిన అంశములను వ్యవహరించుచూ

మరియు నేరము చేసినట్లు వాదములోని ఒప్పుదల, క్రిమినల్ కోర్టుచే సాక్ష్యముగా రికార్డు చేయబడిన దాని అంగీకారము యొక్క అంగీకార యోగ్యత గురించి క్రింది విధంగా నిర్ణయించబడింది:

3. ఆర్డర్ 12, రూల్ 6, సిపిసి క్రింది విధంగా చదువబడును :-

ప్రవేశాలపై తీర్పు. (1) దావాలోని విషయములు మౌఖికముగాగాని, లేక లిఖిత పూర్వకముగాగాని అంగీకరించబడినప్పుడు, ఆ మేరకు న్యాయస్థానము తనకు తానుగా గాని లేక కక్షిదారుల దరఖాస్తుమేరకుగాని తీర్పుని వెలువరించవచ్చును. ఆ క్రమములో కొన్ని విషయములు మాత్రమే పాక్షికముగా అంగీకరింపబడినపుడు, ఇతర వివాదాస్పదమైన అంశములతో నిమిత్తము లేకుండా అంగీకరించబడిన విషయములకు సంబంధించిమాత్రము తీర్పుని వెలువరించు అధికారము న్యాయస్థానమునకు ఉన్నది.

(2) సబ్ రూల్ (1) క్రింద తీర్పు వెలువరించబడినప్పుడు, అదే రోజున డిక్రీని కూడా వెలువరించవలెను.

4. అంగీకారము అంశముపై తీర్పు విషయంలో వాదనలను ఏక మొత్తముగా చదువలెననునది సాధారణ నియమము;

వాదనలలోని అంగీకరించిన అంశములను వేరు చేయరాదు.అంగీకరించిన అంశములను రుజువు చేయవల్సిన అవసరంలేదు అను, సాక్ష్యము చట్టం, సెక్షన్ 58 క్రింద పేర్కొన్న సూత్రము యొక్క బలిమిపై అంగీకరించిన అంశముపై డిక్రీ చేయుటకు కోర్టుకు అధికారం కల్గియుండును మరియు అటువంటి అంగీకరించిన అంశములను బలమైన

సాక్ష్యముగా పరిగణించవచ్చును దానిపై డిక్రీ జారీ చేయవచ్చును.

5. ఎవరైనా వాదనలను పరీక్షించినట్లైతే, ప్రత్యేకంగా, వాద పత్రములోని 6-డికి జవాబుగా ఉన్న వ్రాత పూర్వక వాంగ్మూలంలోని పేరా9, మరియు నిర్ధిష్ట వాదనలలోని పేరాలు 20 మరియు 21, ప్రతివాది సమర్పించిన అంగీకరించబడిన అంశములు నిరాటంకము కాదు. కానీ అది షరతులతో కూడినది మరియు, పేర్కొన్న సొమ్ము ఇంతకు ముందే వేరొక ఒప్పందములో షరతులపై వినియోగించు కొనబడినదని, ప్రత్యేకంగా పేర్కొనబడినది. అందువలన, ఈ వాస్తవములు మరియు పరిస్థితులలో, పేర్కొన్న మొత్తమును దానిపై డిక్రిని స్వాగతించు ప్రతివాది పాత్రపై అర్హత లేని అంగీకారమున్నదని చెప్పలేము. సిపిసి రూల్ 6, ఆర్డర్ 12 క్రింద ఉత్తర్వును పిలుచుట కొరకు, ప్రతివాదిచే చేయబడిన అంగీకారము యొక్క స్వభావము చివరిదిగా చెప్పజాలము అంగీకారము యొక్క స్వభావము ఎటువంటిదనగా అది కేవలము కేసు గురించిన ప్రకటన, దానిపై ప్రకటన దానిపై ప్రతివాది ఆధారపడ తలచెను మరియు అతనికి వ్యతిరేకంగా సాక్ష్య చట్టము సెక్షన్ 115 క్రింద అర్థమైనట్లుగా నిషేధముగా

పనిచేయదు. ప్రతివాది యొక్క ఈ అంగీకారము అర్హత కల్గినది కాబట్టి, అటువంటి అంగీకారముపై ప్రతివాదిపై డిక్రీ జారీ చేయవచ్చునా అని పరిగణించునప్పుడు, దానిని ఏక మొత్తంగా చదువవలెను. అంగీకారము అర్హత కల్గినది కాబట్టి మరియు

కక్షిదారుల మధ్య ఒప్పందము క్రింద వేరొక క్లెయిమ్ పై, పేర్కొన్న మొత్తము వినియోగించుకున్నట్లుగా నిర్దిష్టంగా వాదించబడినప్పుడు, వివేచనతో కూడినదిగా ఉండవల్సిన, సవాలో ఉన్న ఉత్తర్వును జారీ చేయుటకు కోర్టు ముందుకు కొనసాగవల్సినది కాదు. (దూద్ నాథ్ పాండే మరియు సురేష్ చంద్ర భట్టి సల్లి) అందువలన, వాస్తవములు మరియు పరిస్థితులలో ప్రతివాదిని సొమ్మును కోర్టులో జమ చేయవలెనని, అట్లు చేయన ఎడల అట్టి మొత్తముపై, నిర్ణయించబడు వడ్డీని చెల్లించవలేనను షరతులపై ప్రతివాదిని ఆదేశించిన, సవాలుఉన్న ఉత్తర్వును కోర్టు జారీ చేసే యుండవాల్సిందిగా కాదు.

**14.** నేర వాహన డ్రైవరు నేరము ఒప్పుకున్నందున ప్రమాదం రుజువైనట్లుగా అనుకొనుట పరిష్కరించబడిన న్యాయ సూత్రాలను

విరుద్ధమని, అప్పీలుదారుని విద్యావంతుడైన న్యాయవాది అవి కూడా నివేదించెను.భారత సాక్ష్య చట్టం సెక్షన్లు 40 నుండి 43 నిబంధనల ప్రకారం క్రిమినల్ కోర్టు యొక్క తీర్పు సివిల్ కోర్టులో బద్ధునిగా చేయదు. **సేత రామదాయల్ జాట్ మరియు లక్ష్మి ప్రసాద్ (2009) 11 సుప్రీం కోరు కేసులు 545** లో సుప్రీం కోర్టు ఈ క్రింది విధంగా తీర్పు చెప్పినది:

"16. క్రిమినల్ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వబడినట్లయితే, నిర్వివాదంగా, సివిల్ వివాదం, తన సమక్షంలో ప్రవేశ పెట్టిన

సాక్ష్యం దృష్టిలో ఉంచుకుని స్వంతంగా నిర్ణయించవలెను మరియు క్రిమినల్ చర్యలలో ప్రవేశ పెట్టబడిన సాక్ష్యము నిబంధనలలో కాదు. **కె.జి. ప్రేమ శంకర్** (పైన చెప్పిన) లో ఈ కోర్టు ఇతర విషయములతో పాటు ఇందులో కోర్టు తీర్పు చెప్పినది:

"30. పైన పేర్కొన్న చర్చ నుండి తెలియ వచ్చునది ఏమంటే 1) సాక్ష్య చట్టం సెక్షన్లు 40 నుండి 43 క్రింద. అంతిమమైన క్రితం తీర్పు పై ఆధార పడవచ్చును 2) ఒకే కక్షిదారుల మధ్య సివిల్ దావాలలో, పూర్వమే నిర్ణయించిన తీర్పు అను సూత్రము అన్వయించవచ్చు . 3) ఒక క్రిమినల్ కేసులో, ఒకసారి ఒక వ్యక్తి దోషి లేక నిర్ధోషి ఐనప్పుడు, అందు పేర్కొన్న షరతులు పూర్తి చేయబడినప్పుడు, అతన్ని అదే నేరమునకు మళ్లీ విచారించరాదని సి.ఆర్.పి.సి. సెక్షన్ 300 నిబంధన చేయును. 4) క్రిమినల్ కేసు మరియు సివిల్ చర్యలు ఒకే కారణము కొరకు ఐతే సెక్షన్లు 40 నుండి 43 లలో ఏదేని సెక్షన్లోని షరతులు నిర్వహించబడినట్లయితే, సివిల్ కోర్టు తీర్పు సంగతమైనది, సెక్షన్ 41లో నిబంధన చేయబడినట్లుగా తప్ప దానినే నిబంధన చేయబడినట్లుగా తప్ప దానినే అంతిమమని చెప్పలేము. ఏ తీర్పులో పేర్కొనబడిన వాటికి నిర్ణయాత్మక రుజువుగా ఉండునో అనునది సెక్షన్ 41 నిబంధన చేయును.

31. గత సివిల్ చర్యలలో జారీ చేయబడిన తీర్పు, ఉత్తర్వు లేక డిక్రీ, సెక్షన్లు 40 మరియు 42 లేక సాక్ష్య చట్టంలోని నిబంధనల క్రింద నిబంధన చేయబడినట్లుగా సంగతమైనట్లయితే, అప్పుడు ప్రతి ఒక్క కేసులోని, అందులో పరిష్కరించబడిన అంశములు సంబంధించి ఏ మేరకు అవి

బాధ్యుని చేయు లేక అంతిమ కోర్టు నిర్ణయించవల్సి యుండును.ఉదాహరణను తీసుకుంటే, ‘బి’ యొక్క ఆస్తిలోనికి ‘ఎ’ యొక్క ఆరోపిత అక్రమ ప్రవేశం కేసులో ‘బి’ ఆస్తి యొక్క హక్కు ప్రకటన మరియు ‘ఎ’ నుండి స్వాధీనం పొందుటకు దావా వేసెను మరియు దావా డిక్రీ ఐనది. ఆ తరువాత, ‘బి’ ద్వారా ‘ఎ’ పై అక్రమ ప్రవేశమునకు క్రిమినల్ చర్యలలో, సివిల్ చర్యలలో కక్షిదారుల మధ్య జారీయైన తీర్పు సంగతమైనది మరియు అది ‘బి’ యొక్క ఆస్తి హక్కు, స్వాధీనములను అంతిమంగా స్థాపించబడినది. అటువంటి కేసులో అక్రమ ప్రవేశం కొరకు ‘ఎ’ దోషిగా పేర్కొనబడును. సెక్షన్ 42 కొరకు పైన పేర్కొనది ఉదాహరణ స్థితిని స్పష్టము చేయుచున్నది. అందువలన ప్రతి ఒక్క మరియు అన్ని కేసులలోను, పరిగణించవల్సిన మొదటి ప్రశ్న తీర్పు, ఉత్తర్వు లేక డిక్రీలు సంగతమైనవేనా. సంగతమైతే దాని ప్రభావము ప్రేరణ, లేక అంశములోని వాస్తవము వంటివి పరిమిత ప్రయోజనం కొరకు అవి సంగతమై ఉండవచ్చును. ఇది, ప్రతి ఒక్క కేసులోని వాస్తవములపై ఆధారపడి ఉండును.

17. కానీ, ఈ కోర్టు యొక్క కరం చంద్ గంగా ప్రసాద్ మరియు యూనియన్ ఆఫ్ ఇండియా [1970]3 ఎస్.సి.సి.694] తీర్పు పరిశీలన చాలా ప్రాముఖ్యమైనది, అందులో సివిల్ కోర్టు యొక్క తీర్పులు క్రిమినల్ కోర్టులను బద్దులు గాను చేయును, కానీ దానికి వ్యతిరేకము అనేది నిజం కాదును నిర్ధిష్టమైన తీర్పు క్రింది విధంగా, త్రోసి పుచ్చబడినది.

33.అందువలన, సివిల్ కోర్టు రికార్డు చేసిన నివేదిక, క్రిమినల్ కోర్టు రికార్డు చేసిన నివేదికను క్రిందికి కొట్టివేయునను, వి.ఎం.షా కేసులో ఈ కోర్టు యొక్క పరిశీలన చట్టం యొక్క సరియైన ప్రతిపాదన కాదు.

కరమ్ చంద్ కేసులో చేయబడిన సాధారణ పరిశీలనలు పైన పేర్కొన్న కేసు యొక్క వాస్తవముల సందర్భములో చేయబడినవి. ఎం.ఎస్.షరఫ్ కేసులో రాజ్యాంగ ధర్మసనము యొక్క గత తీర్పును అదే ప్రకారం సాక్ష్య చట్టం సెక్షన్లు 40 నుండి 43లను కోర్టు పరిగణించవల్సిన అవసరం లేదు.

**[సయ్యద్ అస్కరీ హదీ అలీ అగస్టెన్ ఇమామ్ మరియు ఇంకొకరు మరియు రాష్ట్రము (ఢిల్లీ పాలక) (2009 5 ఎస్.సి.సి.528)**

18. ఇక్బాల్ సింగ్ మార్వా మరియు మీనాక్షి మార్వా (2005) 4 ఎస్.సి.సి.370)లో ఈ ప్రశ్నకు **పరిగణించు సందర్భము ఈ** కోర్టు యొక్క వేరొక రాజ్యాంగ ధర్మసనమునకు కల్గినది.ఎం.ఎస్. షరీఫ్ (పైన పేర్కొన్న) ఇతర అనేక తీర్పులపై కూడా ఆధారపడి, స్పష్టంగా తీర్పు చెప్పబడినది:

32."సివిల్ మరియు క్రిమినల్ కోర్టుల నివేదికల ఘర్షణ లేకుండా చేయుటకు ఒక ప్రయత్నము చేయవలెను ఆఖరి వాదన వచ్చినట్లయితే రెండు న్యాయ చర్యలలోను కావల్సిన సాక్ష్య ప్రమాణం పూర్తిగా భిన్నమైనవి. సివిల్ కేసులు సాక్ష్యము యొక్క ప్రాబల్యము ఆధారముగా పరిష్కరించబడు చుండగా, క్రిమినల్ కేసులలో యవత్తు సాక్ష్యము ప్రాసిక్యూషన్ పైన ఆధారపడును మరియు న్యాయమైన అనుమానకు మించి రుజువు ఇవ్వవల్సి యుండును."

19. పి.స్వరూప రాణి మరియు ఎం. హరినారాయణ @ హరిబాబు [ ఎ.ఐ.ఆర్. 2008 ఎస్.సి.1884)లో మరలా ఇంకోసారి ప్రశ్న పరిశీలనకు వచ్చినది, అందులోని పేర్కొన్న న్యాయము, ఈ ప్రకారము:

"11. ఏమైనప్పటికే, సివిల్ న్యాయ ప్రక్రియ మరియు క్రిమినల్ న్యాయ ప్రక్రియలు ఏక కాల మందు కొనసాగవచ్చును. సివిల్ న్యాయ ప్రక్రియ లేక క్రిమినల్ ప్రక్రియలు నిలుపుదల చేయవచ్చునా అన్నది ప్రతి కేసు యొక్క వాస్తవము మరియు పరిస్థితులపై

ఆధారపడునని, చక్కగా పరిష్కరించబడినది."

20. సెక్షన్లు 40, 41 మరియు 43 లను సూచించు భారత సాక్ష్య చట్టంలోని సెక్షన్ 43ని మినహాయించి మరియు అది తప్పించి క్రిమినల్ కోర్టు యొక్క తీర్పు సివిల్ కోర్టులో స్వీకరించబడదు. కానీ క్రిందటి న్యాయ చర్యలలో కక్షిదారుని అంగీకారము స్వీకరింపబడును."

15. సెత్ రామ్ దయాల్ జాత్ కేసు (పైన రెండవది)లో క్రిమినల్ కోర్టు యొక్క తీర్పు ఏదైనా, క్రిమినల్ **కోర్టులో చేసిన ఒప్పుదల యొక్క** సాక్ష్యపు విలువ గురించి వ్యవహరించుచూ, సుప్రీం కోర్టు యొక్క పరిశీలనలను ప్రత్యేకంగా పేర్కొనుట సమంజసముగా ఉండును, అవి ఈ క్రింది విధముగా:

22. సాక్ష్య చట్టం సెక్షన్ 58 క్రింది విధంగా చదువబడును:

“58. ఏచర్యలో నైనను, అందలి పక్షకారులు లేక వారి ఏజంట్లు, ఆకర్ణన సమయమున ఒప్పుకొనుటకు అంగీకరించినట్టి, లేక ఆకర్ణన సమయమునకు పూర్వము తాము చేవ్రాలా చేసిన ఏదైనా వ్రాత ద్వారా ఒప్పుకొనుటకు వారు అంగీకరించినట్టి, లేక తత్సమయమున అమలు నందుండు వాద పత్ర నియమా నుసారము వారు తమ వాద పత్రముల ద్వారా

ఒప్పుకున్నట్లు భావించబడునట్టి, ఏ సంగతినైననూ రుజువు చేయనక్కర లేదు. అయితే ఒప్పుకొనబడిన సంగతులను బట్టి, ఒప్పుకోలు ద్వారా కాక అన్యథా రుజువు చేయవలెనని న్యాయస్థానము, తన వివేచనానుసరము కొరవచ్చును.

పైన పేర్కొన్న నిబంధన దృష్ట్యా, ఒప్పుకున్న దానిని రుజువు చేయవల్సిన అవసరం లేదనుటలో ఎటువంటి సందేహం లేక వివాదం ఉండరాదు. (కేంద్రీయ విద్యాలయ సంగతన్ మరియు **గిరిధారి లాల్ యాదవ్** (2004) 6 ఎస్.సి.సి. 325; 2005 ఎస్.సి.సి. (ఎల్ ఎండ్& ఎస్) 785, ఎల్.కేవర్మ. మరియు హెచ్ ఎం.టి లిమిటెడ్ (2006) 2 ఎస్.సి.సి.269; 2006 ఎస్.సి.సి. (ఎల్ &ఎల్) 278], అవతార్ సింగ్ మరియు గురుదయాల్ సింగ్ (2006) 12 ఎస్.సి.సి. 552 మరియు గన్నామణి అనసూయ మరియు పార్వతిని అమరేంద్ర చౌదరి [(2007)10 ఎస్.సి.సి.296]

23. అందువలన, మేము, క్రిమినల్ కేసులోని తీర్పు, అతని సివిల్ బాధ్యతను రుజువు చేయ ప్రయోజనం కొరకు సాక్ష్యముగా అన్వయించబడదను అభిప్రాయములో ఉన్నాము. అతని సివిల్ దావాలో అతని ఒప్పుదల స్వీకరింపబడును.
అతను ఇవ్వ చూపిన సంజాయిషిని స్వీకరించాలా లేక వద్దా అనునది సాక్ష్య యోగ్యత గ్రహించు అధికార పరిధి లోనికి వచ్చును."

16. పై తీర్పులో " సివిల్ బాధ్యత రుజువు చేయుట కొరకు క్రిమినల్ కోర్టు యొక్క తీర్పు సంగతము కాకుండా ఉంది, క్రిమినల్ కోర్టు సమక్షంలో అపరాధం చేసినట్లు ఒప్పుకొన్నా వాంగ్మూలము, సివిల్ కోర్టులో అతని ఒప్పుదల స్వీకరించబడునను న్యాయసూత్రం పేర్కొన్నది."

17. **రాజారామ్ గార్గ్ మరియు చంగా సింగ్ 1993 ఎసి.జె 447 లో క్రిమినల్ కేసు పెడింగులో ఉండగా, మోటారు ప్రమాదం కేసులో** క్లెయిమ్ చర్యలు నిలుపుదల చేయవచ్చునాఅను అంశమును వ్యవహరించుచూ, అలహాబాద్ హైకోర్టు ఈ క్రింది ప్రకారంగా పరిశీలించినది:

" సాక్ష్య చట్టం సెక్షన్లు 40 మరియు 43ల అధికారము ద్వారా, క్రిమినల్ కోర్టుయొక్క తీర్పు మోటారు వాహన చట్టం క్రింద క్లెయిమ్ పిటిషన్ లో సంబంధించిన సంగతి కాదు మరియు అంశములోని వాస్తవంను రుజువు చేయుటకు అస్సలు కానే కాదు. అదే విధంగా, క్లెయిమ్ పిటిషన్లోని తీర్పు అంతే సమానంగా క్రిమినల్ కేసు/ సెక్షన్ కేసులలో సంగతము కాదు, మరియు అందులో

నిందితుని దోషమును రుజువు చేయుటకు కానే కాదు.”

18. మోటారు వాహన చట్టం క్రింద పరిహారం అమలుతో వ్యవహరించు సందర్భముతో, గుజరాత్ హైకోర్టు పంకజ్ భాయ్ చందూలాల్ పటేల్ మరియు భారత్ ట్రాన్ పోర్ట్ కంపెనీ 1997 ఎసి.జె.993 కేసులో, ఈ క్రింది విధంగా తీర్పు చెప్పినది:

> 10.మా అభిప్రాయములో, సివిల్ కోర్టులో గాని లేక ట్రిబ్యునలో గాని, వాహనము నడుపుతున్న వ్యక్తి యొక్క నేరము లేక నిర్ధోషిత్వము నిరూపించుటకు, క్రిమినల్ కోర్టు యొక్క తీర్పు పరిశీలించదగినది కాదు. అదే విషయంలో రెండు కోర్టుల ముందు సాక్ష్యం ఒకే లాగా ఉండును, ఎందుకనగా రెండు న్యాయ స్థానములలోను ఏదో ఒక కారణముగా అందరు సాక్ష్యులు పరీక్షించబడరు లేక ఒకే విధంగా సాక్ష్యం చెప్పారు. కొన్ని సందర్భములలో, కొన్ని చోట్ల సాక్ష్య పత్రములు తొొక్కి పెట్ట బడవచ్చును లేక సాక్షులు గెల్చి ఉండవచ్చును, లేక వాస్తవం నేరుగా ఉన్న వాహన డ్రైవరు ను నేరముగా ఒప్పుకొనునట్లుగా చేయవచ్చును; అందువలన ట్రిబ్యునల్ లో విఫలం కాకుండదు. అందువలననే, క్లెయిమ్ నుండి, నిర్లక్ష్యము అంశమును నుండి క్లెయిమెంటు బాధ్యతను తప్పించుచూ ఇచ్చు క్రిమినల్ కోర్టు తీర్పుపై మాత్రమే ఆధార పడుటను చట్టం నిబంధన చేయదు. తన కేసును రుజువు చేయుటకు క్లెయిమెంటును సాక్ష్యమును చూపవల్సి యుండును. అందువలన, క్రిమినల్ కోర్టు పరిశీలన లేక తీర్పుతో

సంబంధం లేకుండా, నిర్లక్ష్యము లేక నిర్ధోషిత్వము రుజువు చేయవల్సియుండును. పరిహారము కొరకు వచ్చు పిటిషన్లలోని విషయములను నిర్ణయించుటలో ట్రిబ్యునల్, అందువలన తన ముందు సమర్పించబడిన సాక్ష్యములను పరిశీలించి, తన స్వతంత్ర నిర్ణయమునకు రావలెను. క్రిమినల్ కోర్టు తీర్పు, సంబంధిత డ్రైవరు నిరపారాధి లేక దోషియనునది మాత్రము తెలుపును. మా దృష్టిలో, మరిఐతే క్లెయిమెంటు ప్రవేశపెట్టిన సాక్ష్యమునకు బలమును చేకూర్చేనేమో గాని ప్రధాన నిర్లక్ష్యము అనునది అవసరమైన సాక్ష్యము; ద్వారా రుజువు చేయవలెను. నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఒకే ఒక్క నిర్ణయింశముగా ఎప్పటికీ కాలేదు. క్రిమినల్ కోర్టులో నేర వాహన డ్రైవరు నేరము చేసినట్లు ఒప్పుదల వాంగ్మూలం చేసినట్లయితే, స్వచ్ఛంధంగా ఐనట్లయితే, అది, సివిల్ కోర్టు లేక క్రిమినల్ కోర్టుల ముందు ప్రశ్నించబడుతున్న విషయములుకు చెందిన బలపర్చబడి సాక్షమైతే, కానీ అది ఎప్పటికీ ఒకే నిర్ణయంశము కాబోదు ఎందుకనగా పరిహారము పిటిషన్ లోని క్లెయిమెంటు తన కేసును, డ్రైవరు యొక్క ఒప్పుదల వాంగ్మూలముపై ఆధారపడకుండా రుజువు చేసుకొనవల్సిన యుండును. రికార్డులోని సాక్ష్యములు సంబంధించి, ఏ కారణాల చేతనైనా, ఒప్పుదలలోని స్వచ్ఛంద స్వభావమును ప్రశ్నించు లేక అనుమానము, ఉన్నట్లయితే లేక మోసము, అనవసరమైన పలుకుబడి, ఎరా చూపుట, వాగ్ధానము, వాదన, బేర మాడుట, చెడుగా చిత్రీకరించుట, వంటి కారణంగా లేక క్లెయిమ్ పిటిషన్ లో

గెలు పొందుటకు, చేసిన, లేక ఎట్టి ఉపాయము లేక వ్యూహము లేక కుట్ర పన్నులు, చేయబడిన వాంగ్మూలం ప్రశ్నలోని విషయమునకు సంబంధించినదని తెలియ చెప్పునది రికార్డులో లేదని, లేక అదే తప్పు దర్యాప్తులో ఉన్నా, లేక సివిల్ కోర్టు లేక ట్రిబ్యునల్ క్లెయిమ్ కొరకు ఆధారముగా చేయబడిన వాస్తవమును, డ్రైవరు హాజరై మరియు అనిచ్చా పూర్వక స్వభావము, లేక ఉపాయము లేక ఎత్తుగడ లేదని వివరణ ఇచ్చినట్లయితే, లేక అదే తప్పు, వాస్తవము లేక విషయములను చెందినవని స్పష్టము చేస్తే తప్పు, పరిగణ నుండి తొలగించవలెను.”

19. నేరవాహన డ్రైవరు నుండి సాక్ష్యము రాబట్టుటకు క్లెయిమెంటు ఎన్నుకొనలేదు మరియు సివి కోర్టులో డ్రైవరు యొక్క నేరాంగీకారము లేనందు వలన పైన చెప్పిన తీర్పులలో విధించిన న్యాయ సూత్రాలు యొక్క ప్రయోజనము అప్పీలు దారుడు/ క్లెయిమెంటుకు ఇవ్వబడవు.

20. పై చర్చ దృష్ట్యా, అప్పీలులో విశిష్టత లేదని ఈ కోర్టు కనుగొన్నది, అందువలన, అది కొట్టి వేయబడినది.

ఆ క్రమంలో, ఏవైనా ఇతర పిటిషన్లు ఉన్నట్లయితే అవి ముగించబడినవి. ఖర్చుల కొరకు ఉత్తర్వులు లేవు.

బి. విజయసేన్ రెడ్డి, న్యాయమూర్తి

నవంబర్ 12, 2020